ఆలయ కమిటీలో అదనంగా మరో ఇద్దరు


మల్లికార్జున్ గౌడ్


బబిత

చాంద్రాయగుట్ట: చాంద్రాయణగుట్టలోని స్వయంభూ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీలో మరో ఇద్దరు సభ్యులను చేర్చుతూ దేవాదాయ, దర్మాశాఖ జీవో జారీ చేసింది. ప్రస్తుతం ఐదు మంది సభ్యులకు అదనంగా కె.బబిత, పి.మల్లికార్జున్ గౌడ్‌లను నియమించారు. ఏడాది కాలం పాటు వీరి కాల పరిమితి కొనసాగనుంది. దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ నుంచి అనుమతులు వచ్చాక వీరు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

విద్యుత్ స్తంభాలకు ప్రైవేటు కేబుళ్లు



బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విద్యుత్ స్తంభాలకు ఇష్టానుసారంగా కేబుల్ వైర్లను చుట్టుతున్నారు. ఏ స్తంభానికి చూసిన కట్టలు కట్టలుగా దర్శనమిస్తున్నాయి. ఈ కేబుళ్ల కారణంగా అప్పుడప్పుడు విద్యుదాఘాతం సంభవిస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ స్తంభాలకు ఉన్న కేబుళ్లను తొలగించాలని పలుమార్లు సంబంధిత అధికారులను కోరినా పట్టించుకోవడం లేదని ఉన్నతాధికారులు స్పందించి కేబుల్ వైర్లను తొలగించేలా చర్యలు చేపట్టాలని ఆయా ప్రాంతాల వారు కోరుతున్నారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న శరత్‌చంద్ర

బండ్లగూడ: పారిశుద్ధ్య పనులను నిర్వహించే విషయంలో కార్మికులు అలసత్వం వహించరాదని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు. శనివారం ఉదయం 6 గంటలకు 13వ డివిజన్‌లోని పీరంచెరువు, 14వ డివిజన్‌లోని హర్షహైట్స్, 15వ డివిజన్‌లోని మాధవినగర్ కాలనీల్లోని పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు.

హైకోర్టు తీర్పు హర్షణీయం

మణికొండ: సంవత్సరాల తరబడి నివాసాలకు పక్కనే ఉన్న రెడీమిక్స్ ప్లాంట్‌ను తొలగించాలని రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పుతో తమ బాధలు తొలగిపోతాయని నివాసితులు గౌతమ్‌రెడ్డి, అశోక్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రావు, జైపాల్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మైహోం అవతార్, హాల్‌మార్క్ వినినియా వాసులు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ నివాసాలకు ఎదురుగా వాసవి అట్లాంట వారి రెడీమిక్స్ కొనసాగుతుందని, దానిని తొలగించి తమ ఆరోగ్యాలను పరిరక్షించాలని మున్సిపల్, పోలీసులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, రెవెన్యూ అధికారులతో మొర పెట్టుకున్న పట్టించుకోలేదన్నారు. చివరకు కోర్టును ఆశ్రయించటంతో వెంటనే మూసి వేయాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ సమావేశంలో నివాసితులు సాయి, ఆదినారాయణ, కవిత, రాధిక, నందన, మనోహర్, నిరంజన్, శ్రీకాంత్, సుబ్బారెడ్డి, నారాయణ, శ్రీధర్, రవి, సమిత్, బీఆర్‌ఎస్ మణికొండ మున్సిపల్ అధ్యక్షుడు డి.సీతారాం, నాయకులు ఎ.లక్ష్మణ్‌రావు, ఉపేంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి కుష్టు నిర్మూలన కార్యక్రమాలు

రాజేంద్రనగర్: ఈ నెల 17వ తేదీ నుంచి 30వ వరకు జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ రావు అన్నారు. శివరాంపల్లిలోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆశ కార్యకర్తలు ఉదయం 9 గంటల్లోపు ప్రతి ఇంటికి వెళ్లి లెప్రసీ వ్యాధి లక్షణాల కోసం పరీక్షలు చేసి అనుమానం ఉన్న వారిని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపిస్తారన్నారు. ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా ఉప వైద్యధికారి డాక్టర్ పాపారావు వ్యాధి వ్యాప్తి చెందే విధానం, లక్షణాలు, చికిత్స గురించి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. జిల్లా పారా మెడికల్ అధికారి సులోచన సర్వే చేసే విధానం, రిపోర్టులు, తయారు చేసే పద్ధతిని వివరించారు.


జాతీయ రహదారిలో ఒకేదారి గుండా వాహనాల రాకపోకలు


మేకల మండి రోడ్డుపైనే వాహనాల పార్కింగ్

అభివృద్ధి పనులు పూర్తయ్యేదెన్నడో?

- ఏడాదిగా పూర్తి కాని పైప్‌లైన్, రోడ్డు పనులు
- ఒక్కవైపు నుంచే వాహనాల రాకపోకలు
- ఇబ్బందులు పడుతున్న స్థానికులు
- పట్టించుకోని అధికారులు

జియాగూడ: జియాగూడ 100 ఫీట్ల జాతీయ రహదారిలో ఒకవైపు జరుగుతున్న అభివృద్ధి పనులు ఏడాది నుంచి పూర్తికావడం లేదు. దీంతో ప్రయాణికులు ఒక్క రూట్ నుంచే రాకపోకలు కొనసాగిస్తుండగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. 100 ఫీట్ల జాతీయ రహదారి పురాణాపూల్ నుంచి రాంసింగ్‌పురా వరకు ఉంటుంది. ఈ రహదారిలో గత సంవత్సర కాలం నుంచి పైప్‌లైన్ నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. ఇప్పటికీ పూర్తికాకపోవడంతో ప్రయాణికుల ఇబ్బందులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఈ రహదారిలో జియాగూడ మేకల మండి, డంపింగ్‌యార్డు వల్ల కూడా మరిన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ రహదారిలో చెత్తడంపింగ్ యార్డుకు వచ్చే చెత్త ట్రక్కులు గంటల తరబడి నిలిచే ఉంటున్నాయి. అలాగే మేకలమండికి వచ్చే భారీ వాహనాల లోడ్ కూడా రోడ్డుపైనే నిలిపివేస్తున్నారు. దీంతో కూడా సమస్యలు తలెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా ఈ రహదారిలో విద్యుత్ దీపాలు లేకపోవడం కూడా ప్రమాదాలకు నిలయంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

పైప్‌లైన్, రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి..



జాతీయ రహదారిలోని సమస్యలను పరిష్కరించి ప్రయాణికులకు అనుకూలంగా అభివృద్ధి చేయాలి. ముఖ్యంగా వీధిదీపాలు, రోడ్లు, డంపిగ్ యార్డ్ పరిసరాల పరిశుభ్రత, మేకలమండి వద్ద వాహనాల నిలిపివేతపై ట్రాఫిక్ విభాగం చర్యలు తీసుకోవాలి. రహదారి కుంచించుకుపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పైప్‌లైన్, రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి.
– వెంకటేశ్ యాదవ్, బీజేపీ జనరల్ సెక్రటరీ

ఎస్సీ వర్గీకరణ తర్వాతే ఉద్యోగాలు భర్తీ చేయాలి


నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు

అబిడ్స్: ఎస్సీ వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చిన తర్వాతే ఉద్యోగాలు భర్తీ చేయాలని హైదరాబాద్ నగర ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు రవి మాదిగ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ భర్తీలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. శనివారం సీతారామ్‌బాగ్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రవి మాదిగ మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని ఎస్సీ వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చిన తర్వాతే ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇరికి శంకర్ మాదిగ, కట్కూరి సంజయ్‌కుమార్ మాదిగ, చోటా రమేష్ మాదిగ, రోమాల సుధాకర్, జమ్మి పరశురామ్, కనుకూరి యాదగిరి, కొమ్ము శ్రీకాంత్ పాల్గొన్నారు.

వృద్ధుడి హత్య కేసులో ఇద్దరి రిమాండ్


నిందితుల వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ మనోజ్ కుమార్, ఇన్‌స్పెక్టర్ శేఖర్ రెడ్డి

సంతోష్‌నగర్: వృద్ధుడి హత్య కేసులో ఇద్దరిని కంచన్‌బాగ్ పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో చాంద్రాయణగుట్ట ఏసీపీ మనోజ్‌కుమార్, కంచన్‌బాగ్ ఇన్‌స్పెక్టర్ శేఖర్‌రెడ్డితో కలిసి నిందితుల వివరాలను వెల్లడించారు. వివరాల ప్రకారం..హఫీజ్‌బాబానగర్ సీ–బ్లాక్ ప్రాంతానికి చెందిన జాకీర్ ఖాన్ (62) స్థానికంగా కిరాణా దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. ఈ దుకాణానికి పక్కనే ఫహీం, అజీమ్ ఆల్–అరబిక్ పాన్‌షాపు నిర్వహిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం కిరాణా దుకాణం ముందు కుర్చీలు వేసి ఇబ్బందులకు గురి చేయడంతో జాకీర్ ఖాన్ పలుమార్లు ఫహీం, అజీమ్‌ను మందలించాడు. ఇందులో భాగంగా ఈ నెల 12న రాత్రి 11:55 గంటల సమయంలో ఫహీం, అజీమ్ మరోసారి జాకీర్ ఖాన్ కిరాణా దుకాణం ముందు కుర్చీలు వేసుకొని ఉండటంతో తన గిరాకీ దెబ్బతింటుందని.. కుర్చీలను తీసి పక్కకు పడేశాడు. దీంతో పాన్‌షాపు నిర్వాహకులు హఫీజ్ బాబానగర్‌కు చెందిన ఫహీం (24), అజీమ్ ఆగ్రహానికి గురై ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగిన జాకీర్ ఖాన్‌పై దాడి చేశారు. ఈ విషయం తెలుసుకున్న కుమారులు జుబేర్, జీషాన్ ఘటనా స్థలానికి చేరుకొని వారిని నిలదీయగా వారిపై సైతం దాడికి పాల్పడ్డాడు. అనంతరం జాకీర్ ఖాన్‌ను చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. జాకీర్ కుమారుడు జుబేర్ ఖాన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని శనివారం ఫహీం, అజీమ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో కుర్షన్‌తో పాటు మరికొంత మంది నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

పిల్లల దినచర్యను తల్లిదండ్రులు గమనిస్తుండాలి

- మాదకద్రవ్యాలపై అప్రమత్తంగా ఉండాలి
- రాజ్‌భవన్ స్కూల్‌లో అవగాహన సదస్సులో వక్తలు


రాజ్‌భవన్ హైస్కూల్‌లో మాట్లాడుతున్న యాంటీ నార్కోటిక్ డీఎస్పీ నర్సింగరావు

బంజారాహిల్స్: మాదకద్రవ్యాలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని యాంటీ నార్కోటిక్ డీఎస్పీ నర్సింగరావు సూచించారు. సోమాజీగూడలోని రాజ్‌భవన్ ప్రభుత్వ పాఠశాలలో మాదకద్రవ్యాల నివారణ కోసం శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు కొంత సమయాన్ని తమ పిల్లల కోసం కేటాయించి వారి దినచర్యను గమనిస్తూ ఉండాలన్నారు. పాఠశాలల్లో కూడా మాదకద్రవ్యాలు ప్రవేశించడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఇలాంటి విషయాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా మాదకద్రవ్యాలు సరఫరా చేసినట్లు తెలిస్తే 1908 సమాచారం ఇవ్వాలన్నారు. యాంటీ నార్కోటిక్ కో–ఆర్డినేటర్ కళ్యాణి మాట్లాడుతూ ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు మాదకద్రవ్యాల నివారణ కోసం విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, విద్యాశాఖ సెక్టార్ ఆఫీసర్ ఫాతిమా, పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం భూపాల్, ఉపాధ్యాయులు పీర్‌కొండ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి


ఫిలింనగర్ మహనీయుల విగ్రహాల వద్ద నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నేతలు

ఫిలింనగర్: అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి మాదిగలకు ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించిన తర్వాతే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ నేతలు శనివారం ఫిలింనగర్‌లోని అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాల వద్ద నిరసన తెలిపారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కండె కుమార్ మాదిగ మాట్లాడుతూ మాదిగలు, మాదిగ ఉపకులాలకు జనాభా దామాషా ప్రకారం శాస్త్రీయంగా, సామాజికంగా, షెడ్యూల్ కులాల రిజర్వేషన్లు, వర్గీకరణ బిల్లు చేపట్టి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రు శివకుమార్ మాదిగ, జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు బొప్పారం వేణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

గోల్కొండ: గోల్కొండ కోటలోని మహంకాళి జగదాంబిక అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారిణి సి.వసంత అన్నారు. శనివారం ఆలయ ప్రాంగణంలో అమ్మవారి హుండీని లెక్కించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..హుండీ లెక్కింపు ద్వారా అమ్మవారికి రూ.58,626లు ఆదాయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జగదాంబిక, మహంకాళి అమ్మవార్ల పూజార్లు సర్వేష్, బొమ్మల సురేష్‌చారి, శివశంకర్, లీలావతి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అబ్బురపరిచిన వైజ్ఞానిక ప్రదర్శన


వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న దేవర వంశీ తదితరులు

గోల్కొండ: ప్రతి విద్యార్థిలో అపారమైన ప్రతిభ ఉంటుందని ఆ ప్రతిభకు పదును పెట్టేది ఉపాధ్యాయులే అని బీజేపీ నాయకుడు దేవర వంశీ అన్నారు. శనివారం జాఫర్‌గూడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం, వైజ్ఞానిక ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వినోద్ మాట్లాడుతూ..ఇటువంటి ప్రదర్శనలు విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని కలిగిస్తాయన్నారు. తమ వద్ద చదువుకున్న విద్యార్థులు ఉన్నత చదువులు చదివి వివిధ రంగాల్లో ఉద్యోగాలు చేస్తూ రాణిస్తున్నారన్నారు.

వృద్ధుడి అదృశ్యం


దిలీప్ బిరాదర్ (ఫైల్)

అబిడ్స్: వృద్ధుడు అదృశ్యమైన ఘటన మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై అస్లాం తెలిపిన వివరాల ప్రకారం..జాలి హనుమాన్ ప్రాంతానికి చెందిన దిలీప్ బిరాదర్ (55) ఈ నెల 3వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆయన కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాలు, బంధువుల వద్ద వాకబు చేసినా ఫలితం లేకుండా పోయింది. దీంతో వారు మంగళ్‌హాట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆస్తి పన్ను సమస్యల పరిష్కార వేదిక

బంజారాహిల్స్: ఆస్తి పన్ను సమస్యల పరిష్కారం కోసం శనివారం జూబ్లీహిల్స్ సర్కిల్–18 కార్యాలయంలో ఆస్తి పన్ను సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆరుగురు నివాసితులు తమ ఆస్తి పన్నుకు సంబంధించిన పరిష్కారానికి దరఖాస్తు అందజేశారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఆస్తి పన్ను సమస్యలు, పునః సమీక్ష అభ్యర్థనలు, ఆస్తి పన్ను సవరణలు, కోర్టు కేసుకు సంబంధించిన సమస్యలను తెలియజేశారు. ఆస్తి పన్ను పరిష్కార వేదిక గతనెల 28వ తేదీన ప్రారంభమైంది. ఈ నెల 29 వరకు ప్రతి శనివారం ఈ కార్యక్రమాన్ని ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 వరకు సర్కిల్ కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. ఖైరతాబాద్ సర్కిల్–17 కార్యాలయంలో కూడా ఆస్తి పన్ను పరిష్కార వేదికను నిర్వహించారు.

సంఘటితంగా బహుజన రాజ్యాధికారం సాధించాలి


మాట్లాడుతున్న ప్రొఫెసర్ ప్రభంజన్ కుమార్

నాంపల్లి: బహుజన రాజ్యాధికారానికి బీసీల నాయకత్వం అవసరమని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం కాన్షీరాం జయంతిని పురస్కరించుకుని డిక్కి సమావేశ మందిరంలో సామాజిక న్యాయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ ప్రభంజన్ కుమార్ యాదవ్ అధ్యక్షతన 'ప్రత్యేక మాయ బహుజన రాజకీయ పార్టీ అనివార్యం'అనే అంశంపై 101 మంది మేధావులతో సమావేశం జరిగింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు సంఘటితంగా బహుజన రాజ్యాధికారం కోసం కృషి చేయాలన్నారు. బహుజన రాజ్యాధికారం బీసీల నాయకత్వంతోనే సాధ్యం అవుతుందని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం పరిపాలిస్తున్న పార్టీలతో సామాజిక న్యాయం జరగదని బహుజనుల రాజ్యాధికారంతోనే సామాజిక న్యాయం లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ననుమాస స్వామి, ప్రొఫెసర్ వెంకటదాస్, డాక్టర్ ప్రవీణ్, తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు , బత్తుల సిద్ధేశ్వర్, రోజా నేత తదితరులు పాల్గొన్నారు.

సన్మానం


పూజారి సురేష్‌చారికి జ్ఞాపిక అందజేస్తున్న ఏసీపీ సయ్యద్ ఫయాజ్

గోల్కొండ: చిన్న వయస్సు నుంచే భక్తిభావంతో గోల్కొండ కోట మహంకాళి అమ్మవారి ఆలయ పూజారిగా ప్రజల గుర్తింపు పొందడం గొప్ప విషయమని గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ అన్నారు. మహంకాళి అమ్మవారి ఆలయ పూజారిగా ఉంటూనే పేద విద్యార్థులు, నిరుపేదలకు సహాయం చేస్తున్న బి.సురేష్‌చారికి ఉర్వా హైసూక్ల్ తరపున సన్మానం చేశారు. ఈ సందర్భంగా సురేష్‌చారి మాట్లాడుతూ..అమ్మవారి ఆశీర్వాదంతోనే పూజారి వృత్తిని విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సాయిబాబాచారి, శ్రీకాంత్‌చారి, హుస్సేన్, అకాడమీక్ హెడ్ యాస్మీన్‌బేగం తదితరులున్నారు.

శ్మశానవాటిక అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి

గోల్కొండ: సాలర్‌జంగ్ కాలనీ తిరుపల్లి గడ్డలోని హిందూ శ్మశానవాటిక అభివృద్ధికి ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ కృషి చేస్తున్నారని అభివృద్ధి కమిటీ ప్రతినిధులు ఎం.నర్సింహ, సోమారపు జనార్దన్ అన్నారు. శనివారం శ్మశానవాటిక వద్ద కొత్తగా వేసిన బోరు నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గతవారం ఎమ్మెల్యే చొరవతో శ్మశానవాటికలో నీటి ఎద్దడి తొలగించడానికి పవర్ బోరు వేయడం జరిగింది. ఈ పవర్ బోరు ద్వారా శ్మశానవాటికకు నీటి కొరత ఉండదని వారు అన్నారు. త్వరలోనే నీటి ట్యాంకర్‌తో పాటు ప్లాట్‌ఫామ్ కూడా నిర్మించడం జరుగుతుందన్నారు.


శ్మశానవాటికలోని పవర్ బోరును పరిశీలిస్తున్న ఆలయ ప్రతినిధులు

కాన్షీరామ్ అడుగుజాడల్లో నడవాలి


ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో దాత్రి సంక్షేమ సంఘం, దాత్రి కళాంజలిల సంయుక్త ఆధ్వర్యంలో మాజీ మాన్యశ్రీ కాన్షీరామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది టి.రాజు మాట్లాడుతూ..కాన్షీరామ్ ఆశయాల కోసం కృషి చేయాలన్నారు. ఆయన చూపిన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రముఖ నాట్య గురువు రవళి రమేష్ శిష్యబృందం చేసిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ జానపద కళాకారులు జి.మాస్టర్‌జీ, కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి దాయానంద్, బీఎల్‌ఎఫ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు మల్లా సూర్యప్రకాష్ రావు, చర్లపల్లి జైల్ సూపరింటెండెంట్ జి.రాంచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా మజ్లిస్


మజ్లిస్ నాయకులతో మాట్లాడుతున్న కౌసర్

గోల్కొండ: మజ్లిస్ పార్టీ ప్రజలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ అన్నారు. శనివారం ఆయనను పలువురు మజ్లిస్ నాయకులు కలిసి తమతమ ప్రాంతాల్లోని నీటి ఎద్దడి గురించి ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..తాగునీటి సరఫరాలో ఎటువంటి కోతలు లేవని స్పష్టం చేశారు. కార్వాన్ నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల వారికి సమ ప్రాధాన్యం ఇస్తూ నీటి సరఫరా చేస్తుందన్నారు. సాంకేతిక కారణాల వల్ల పలు ప్రాంతాల్లో నీటి సరఫరాలో అవాంతరాలు ఉండడం సహజమేనని అటువంటి సమయాల్లో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తామన్నారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి


జనరల్ మేనేజర్ జాన్ షరీఫ్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అబిడ్స్: గోషామహల్ నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నియోజకవర్గం బీఆర్‌ఎస్ నాయకుడు ఎం.ఆనంద్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. వేసవి కాలం ప్రారంభం కావడంతో అన్ని ప్రాంతాల్లో నీటి ఎద్దడి సమస్య తలెత్తుతుందన్నారు. ఈ మేరకు శనివారం వాటర్‌బోర్డు జనరల్ మేనేజర్ జాన్ షరీఫ్‌కు ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆనంద్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నీటి ఎద్దడి సమస్య నెలకొందని, బోర్‌వెల్స్ మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు కులశేఖర్, సాయి, సందీప్, బీఆర్‌ఎస్ నాయకులు అహ్మద్, బాబు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సిరి శక్తి పెయింటింగ్ ఎగ్జిబిషన్


ముగింపు వేడుకల్లో పాల్గొన్న కళాకారులు

విజయనగర్‌కాలనీ: మాసబ్‌ట్యాంక్ జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్సిటీ ప్రాంగణంలోని నెహ్రూ ఆర్ట్ గ్యాలరీలో వారం రోజుల నుంచి జరుగుతున్న పెయింటింగ్ ఎగ్జిబిషన్ శనివారంతో ముగిసింది. కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర సాహిత్య అకాడమి తెలుగు శాఖ కన్వీనర్ ప్రొఫెసర్ మృనాళిని, ప్రముఖ స్టోరీ టెల్లర్ రజితారెడ్డి మాట్లాడుతూ..సిరి ఆర్ట్ గ్యాలరీ 30 ఏళ్ల నుంచి వేలాది మంది బాలికలకు, మహిళలకు, వృద్ధులకు పెయింటింగ్‌లో శిక్షణను ఇస్తుందన్నారు. 8 ఏళ్ల నుంచి 88 ఏళ్ల వయస్సు గల మహిళల 118 పెయింటింగ్స్ ఈ ప్రదర్శనలో ఉంచారన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన కళాకారులకు బహుమతులు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిరిస్వామి, శివకుమారి, వేణుగోపాల్, ప్రముఖ ఇంద్రజాలికుడు చొక్కాపు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో డంపింగ్


ప్రభుత్వ భూమిలో వేసిన వ్యర్థాలు

మణికొండ: ప్రభుత్వ భూమిలో యథేచ్ఛగా ఓ నిర్మాణ సంస్థ డంపింగ్ చేస్తున్నా అధికారులు పట్టించుకోవటం లేదని కోకాపేటవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నార్సింగి మున్సిపాలిటీ, కోకాపేట రెవెన్యూ సర్వే నెంబర్ 144లో రెండు ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. దాని పక్కనే ఓ నిర్మాణ సంస్థ తమ కార్యకలాపాలను కొనసాగిస్తుంది. బిల్డింగ్ వేస్ట్ మెటీరియల్‌ను ప్రభుత్వ భూమిలోకి పడేయటంతో పక్కనున్న నివాసాల్లో దుమ్ము చేరుతుంది. దాంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఇదే విషయాన్ని అటు నిర్మాణ సంస్థ, ఇటు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు ప్రభుత్వ భూమిలో డంపింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని, లేకుంటే జిల్లా కలెక్టర్, హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

ఆలయ కమిటీలో అదనంగా మరో ఇద్దరు


మల్లికార్జున్ గౌడ్


బబిత

చాంద్రాయగుట్ట: చాంద్రాయణగుట్టలోని స్వయంభూ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీలో మరో ఇద్దరు సభ్యులను చేర్చుతూ దేవాదాయ, దర్మాశాఖ జీవో జారీ చేసింది. ప్రస్తుతం ఐదు మంది సభ్యులకు అదనంగా కె.బబిత, పి.మల్లికార్జున్ గౌడ్‌లను నియమించారు. ఏడాది కాలం పాటు వీరి కాల పరిమితి కొనసాగనుంది. దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ నుంచి అనుమతులు వచ్చాక వీరు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

విద్యుత్ స్తంభాలకు ప్రైవేటు కేబుళ్లు



బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విద్యుత్ స్తంభాలకు ఇష్టానుసారంగా కేబుల్ వైర్లను చుట్టుతున్నారు. ఏ స్తంభానికి చూసిన కట్టలు కట్టలుగా దర్శనమిస్తున్నాయి. ఈ కేబుళ్ల కారణంగా అప్పుడప్పుడు విద్యుదాఘాతం సంభవిస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ స్తంభాలకు ఉన్న కేబుళ్లను తొలగించాలని పలు మార్లు సంబంధిత అధికారులను కోరినా పట్టించుకోవడం లేదని ఉన్నతాధికారులు స్పందించి కేబుల్ వైర్లను తొలగించేలా చర్యలు చేపట్టాలని ఆయా ప్రాంతాల వారు కోరుతున్నారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న శరత్‌చంద్ర

బండ్లగూడ: పారిశుద్ధ్య పనులను నిర్వహించే విషయంలో కార్మికులు అలసత్వం వహించరాదని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు. శనివారం ఉదయం 6 గంటలకు 13వ డివిజన్‌లోని పీరంచెరువు, 14వ డివిజన్‌లోని హర్షహైట్స్, 15వ డివిజన్‌లోని మాధవినగర్ కాలనీల్లోని పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు.

హైకోర్టు తీర్పు హర్షణీయం

మణికొండ: సంవత్సరాల తరబడి నివాసాలకు పక్కనే ఉన్న రెడీమిక్స్ ప్లాంట్‌ను తొలగించాలని రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పుతో తమ బాధలు తొలగిపోతాయని నివాసితులు గౌతమ్‌రెడ్డి, అశోక్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్ రావు, జైపాల్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మైహోం అవతార్, హాల్‌మార్క్ విసినియా వాసులు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ నివాసాలకు ఎదురుగా వాసవి అట్లాంట వారి రెడీమిక్స్ కొనసాగుతుందని, దానిని తొలగించి తమ ఆరోగ్యాలను పరిరక్షించాలని మున్సిపల్, పోలీసులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, రెవెన్యూ అధికారులతో మొర పెట్టుకున్న పట్టించుకోలేదన్నారు. చివరకు కోర్టును ఆశ్రయించటంతో వెంటనే మూసి వేయాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ సమావేశంలో నివాసితులు సాయి, ఆదినారాయణ, కవిత, రాధిక, నందన, మనోహర్, నిరంజన్, శ్రీకాంత్, సుబ్బారెడ్డి, నారాయణ, శ్రీధర్, రవి, సమిత్, బీఆర్ఎస్ మణికొండ మున్సిపల్ అధ్యక్షుడు డి.సీతారాం, నాయకులు ఎ.లక్ష్మన్‌రావు, ఉపేంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి కుష్టు నిర్మూలన కార్యక్రమాలు

రాజేంద్రనగర్: ఈ నెల 17వ తేదీ నుంచి 30వ వరకు జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ రావు అన్నారు. శివరాంపల్లిలోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆశ కార్యకర్తలు ఉదయం 9 గంటల్లోపు ప్రతి ఇంటికి వెళ్లి లెప్రసీ వ్యాధి లక్షణాల కోసం పరీక్షలు చేసి అనుమానం ఉన్న వారిని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపిస్తారన్నారు. ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా ఉప వైద్యధికారి డాక్టర్ పాపారావు వ్యాధి వ్యాప్తి చెందే విధానం, లక్షణాలు, చికిత్స గురించి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. జిల్లా పారా మెడికల్ అధికారి సులోచన సర్వే చేసే విధానం, రిపోర్టులు, తయారు చేసే పద్ధతిని వివరించారు.

జాతీయ రహదారిలో ఒకేదారి గుండా వాహనాల రాకపోకలు



మేకల మండి రోడ్డుపైనే వాహనాల పార్కింగ్



అభివృద్ధి పనులు పూర్తయ్యేదెన్నడో?

- ఏడాదిగా పూర్తి కాని పైప్‌లైన్, రోడ్డు పనులు
- ఒక్కవైపు నుంచే వాహనాల రాకపోకలు
- ఇబ్బందులు పడుతున్న స్థానికులు
- పట్టించుకోని అధికారులు

జియాగూడ: జియాగూడ 100 ఫీట్ల జాతీయ రహదారిలో ఒకవైపు జరుగుతున్న అభివృద్ధి పనులు ఏడాది నుంచి పూర్తికావడం లేదు. దీంతో ప్రయాణికులు ఒక్క రూట్ నుంచే రాకపోకలు కొనసాగిస్తుండగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. 100 ఫీట్ల జాతీయ రహదారి పురానాపూల్ నుంచి రాంసింగ్‌పురా వరకు ఉంటుంది. ఈ రహదారిలో గత సంవత్సర కాలం నుంచి పైప్ లైన్ నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. ఇప్పటికీ పూర్తికాకపోవడంతో ప్రయాణికుల ఇబ్బందులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఈ రహదారిలో జియాగూడ మేకల మండి, డంపింగ్‌యార్డు వల్ల కూడా మరిన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ రహదారిలో చెత్తడంపింగ్ యార్డుకు వచ్చే చెత్త ట్రక్కులు గంటల తరబడి నిలిచే ఉంటున్నాయి. అలాగే మేకలమండికి వచ్చే భారీ వాహనాల లోడ్ కూడా రోడ్డుపైనే నిలిపివేస్తున్నారు. దీంతో కూడా సమస్యలు తలెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా ఈ రహదారిలో విద్యుత్ దీపాలు లేకపోవడం కూడా ప్రమాదాలకు నిలయంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

పైప్‌లైన్, రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి..



జాతీయ రహదారిలోని సమస్యలను పరిష్కరించి ప్రయాణికులకు అనుకూలంగా అభివృద్ధి చేయాలి. ముఖ్యంగా వీధిదీపాలు, రోడ్లు, డంపిగ్ యార్డ్ పరిసరాల పరిశుభ్రత, మేకలమండి వద్ద వాహనాల నిలిపివేతపై ట్రాఫిక్ విభాగం చర్యలు తీసుకోవాలి. రహదారి కుంచించుకుపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పైప్‌లైన్, రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి.

– వెంకటేశ్ యాదవ్, బీజేపీ జనరల్ సెక్రటరీ

ఎస్సీ వర్గీకరణ తర్వాతే ఉద్యోగాలు భర్తీ చేయాలి


నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు

అబిడ్స్: ఎస్సీ వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చిన తర్వాతే ఉద్యోగాలు భర్తీ చేయాలని హైదరాబాద్ నగర ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు రవి మాదిగ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ భర్తీలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. శనివారం సీతారామ్‌బాగ్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రవి మాదిగ మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని ఎస్సీ వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చిన తర్వాతే ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇరికి శంకర్ మాదిగ, కట్కూరి సంజయ్‌కుమార్ మాదిగ, చోటా రమేష్ మాదిగ, రోమాల సుధాకర్, జమ్మి పరశురామ్, కనుకూరి యాదగిరి, కొమ్ము శ్రీకాంత్ పాల్గొన్నారు.

వృద్ధుడి హత్య కేసులో ఇద్దరి రిమాండ్


నిందితుల వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ మనోజ్ కుమార్, ఇన్‌స్పెక్టర్ శేఖర్ రెడ్డి

సంతోష్‌నగర్: వృద్ధుడి హత్య కేసులో ఇద్దరిని కంచన్‌బాగ్ పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో చాంద్రాయణగుట్ట ఏసీపీ మనోజ్‌కుమార్, కంచన్‌బాగ్ ఇన్‌స్పెక్టర్ శేఖర్‌రెడ్డితో కలిసి నిందితుల వివరాలను వెల్లడించారు. వివరాల ప్రకారం..హఫీజ్‌బాబానగర్ సీ–బ్లాక్ ప్రాంతానికి చెందిన జాకీర్ ఖాన్ (62) స్థానికంగా కిరాణా దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. ఈ దుకాణానికి పక్కనే ఫహీం, అజీమ్ ఆల్–అరబిక్ పాన్‌షాపు నిర్వహిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం కిరాణా దుకాణం ముందు కుర్చీలు వేసి ఇబ్బందులకు గురి చేయడంతో జాకీర్ ఖాన్ పలుమార్లు ఫహీం, అజీమ్‌ను మందలించాడు. ఇందులో భాగంగా ఈ నెల 12న రాత్రి 11:55 గంటల సమయంలో ఫహీం, అజీమ్ మరోసారి జాకీర్ ఖాన్ కిరాణా దుకాణం ముందు కుర్చీలు వేసుకొని ఉండటంతో తన గిరాకీ దెబ్బతింటుందని.. కుర్చీలను తీసి పక్కకు పడేశాడు. దీంతో పాన్‌షాపు నిర్వాహకులు హఫీజ్ బాబానగర్‌కు చెందిన ఫహీం (24), అజీమ్ ఆగ్రహానికి గురై ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగిన జాకీర్ ఖాన్‌పై దాడి చేశారు. ఈ విషయం తెలుసుకున్న కుమారులు జూబేర్, జీషాన్ ఘటనా స్థలానికి చేరుకొని వారిని నిలదీయగా వారిపై సైతం దాడికి పాల్పడ్డాడు. అనంతరం జాకీర్ ఖాన్‌ను చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. జాకీర్ కుమారుడు జూబేర్ ఖాన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని శనివారం ఫహీం, అజీమ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో కుర్షన్‌తో పాటు మరికొంత మంది నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

పిల్లల దినచర్యను తల్లిదండ్రులు గమనిస్తుండాలి

- మాదకద్రవ్యాలపై అప్రమత్తంగా ఉండాలి
- రాజ్‌భవన్ స్కూల్‌లో అవగాహన సదస్సులో వక్తలు


రాజ్‌భవన్ హైస్కూల్‌లో మాట్లాడుతున్న యాంటీ నార్కోటిక్ డీఎస్పీ నర్సింగరావు

బంజారాహిల్స్: మాదకద్రవ్యాలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని యాంటీ నార్కోటిక్ డీఎస్పీ నర్సింగరావు సూచించారు. సోమాజీగూడలోని రాజ్‌భవన్ ప్రభుత్వ పాఠశాలలో మాదకద్రవ్యాల నివారణ కోసం శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు కొంత సమయాన్ని తమ పిల్లల కోసం కేటాయించి వారి దినచర్యను గమనిస్తూ ఉండాలన్నారు. పాఠశాలల్లో కూడా మాదకద్రవ్యాలు ప్రవేశించడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఇలాంటి విషయాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా మాదకద్రవ్యాలు సరఫరా చేసినట్లు తెలిస్తే 1908 సమాచారం ఇవ్వాలన్నారు. యాంటీ నార్కోటిక్ కో–ఆర్డినేటర్ కళ్యాణి మాట్లాడుతూ ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు మాదకద్రవ్యాల నివారణ కోసం విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, విద్యాశాఖ సెక్టార్ ఆఫీసర్ ఫాతిమా, పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం భూపాల్, ఉపాధ్యాయులు పీర్‌కొండ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి


ఫిలింనగర్ మహనీయుల విగ్రహాల వద్ద నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నేతలు

ఫిలింనగర్: అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి మాదిగలకు ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించిన తర్వాతే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ నేతలు శనివారం ఫిలింనగర్‌లోని అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాల వద్ద నిరసన తెలిపారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కండె కుమార్ మాదిగ మాట్లాడుతూ మాదిగలు, మాదిగ ఉపకులాలకు జనాభా దామాషా ప్రకారం శాస్త్రీయంగా, సామాజికంగా, షెడ్యూల్ కులాల రిజర్వేషన్లు, వర్గీకరణ బిల్లు చేపట్టి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రు శివకుమార్ మాదిగ, జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు బొప్పారం వేణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

గోల్కొండ: గోల్కొండ కోటలోని మహంకాళి జగదాంబిక అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారిణి సి.వసంత అన్నారు. శనివారం ఆలయ ప్రాంగణంలో అమ్మవారి హుండీని లెక్కించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..హుండీ లెక్కింపు ద్వారా అమ్మవారికి రూ.58,626లు ఆదాయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జగదాంబిక, మహంకాళి అమ్మవార్ల పూజార్లు సర్వేష్, బొమ్మల సురేష్‌చారి, శివశంకర్, లీలావతి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అబ్బురపరిచిన వైజ్ఞానిక ప్రదర్శన


వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న దేవర వంశీ తదితరులు

గోల్కొండ: ప్రతి విద్యార్థిలో అపారమైన ప్రతిభ ఉంటుందని ఆ ప్రతిభకు పదును పెట్టేది ఉపాధ్యాయులే అని బీజేపీ నాయకుడు దేవర వంశీ అన్నారు. శనివారం జాఫర్‌గూడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం, వైజ్ఞానిక ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వినోద్ మాట్లాడుతూ..ఇటువంటి ప్రదర్శనలు విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని కలిగిస్తాయన్నారు. తమ వద్ద చదువుకున్న విద్యార్థులు ఉన్నత చదువులు చదివి వివిధ రంగాల్లో ఉద్యోగాలు చేస్తూ రాణిస్తున్నారన్నారు.

వృద్ధుడి అదృశ్యం


దిలీప్ బిరాదర్ (ఫైల్)

అబిడ్స్: వృద్ధుడు అదృశ్యమైన ఘటన మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై అస్లాం తెలిపిన వివరాల ప్రకారం..జాలి హనుమాన్ ప్రాంతానికి చెందిన దిలీప్ బిరాదర్ (55) ఈ నెల 3వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆయన కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాలు, బంధువుల వద్ద వాకబు చేసినా ఫలితం లేకుండా పోయింది. దీంతో వారు మంగళ్‌హాట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆస్తి పన్ను సమస్యల పరిష్కార వేదిక

బంజారాహిల్స్: ఆస్తి పన్ను సమస్యల పరిష్కారం కోసం శనివారం జూబ్లీహిల్స్ సర్కిల్–18 కార్యాలయంలో ఆస్తి పన్ను సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆరుగురు నివాసితులు తమ ఆస్తి పన్నుకు సంబంధించిన పరిష్కారానికి దరఖాస్తు అందజేశారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఆస్తి పన్ను సమస్యలు, పునః సమీక్ష అభ్యర్థనలు, ఆస్తి పన్ను సవరణలు, కోర్టు కేసుకు సంబంధించిన సమస్యలను తెలియజేశారు. ఆస్తి పన్ను పరిష్కార వేదిక గతనెల 28వ తేదీన ప్రారంభమైంది. ఈ నెల 29 వరకు ప్రతి శనివారం ఈ కార్యక్రమాన్ని ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 వరకు సర్కిల్ కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. ఖైరతాబాద్ సర్కిల్–17 కార్యాలయంలో కూడా ఆస్తి పన్ను పరిష్కార వేదికను నిర్వహించారు.

సంఘటితంగా బహుజన రాజ్యాధికారం సాధించాలి


మాట్లాడుతున్న ప్రొఫెసర్ ప్రభంజన్ కుమార్

నాంపల్లి: బహుజన రాజ్యాధికారానికి బీసీల నాయకత్వం అవసరమని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం కాన్షీరాం జయంతిని పురస్కరించుకుని డిక్కి సమావేశ మందిరంలో సామాజిక న్యాయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ ప్రభంజన్ కుమార్ యాదవ్ అధ్యక్షతన 'ప్రత్యేక మాయ బహుజన రాజకీయ పార్టీ అనివార్యం'అనే అంశంపై 101 మంది మేధావులతో సమావేశం జరిగింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు సంఘటితంగా బహుజన రాజ్యాధికారం కోసం కృషి చేయాలన్నారు. బహుజన రాజ్యాధికారం బీసీల నాయకత్వంతోనే సాధ్యం అవుతుందని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం పరిపాలిస్తున్న పార్టీలతో సామాజిక న్యాయం జరగదని బహుజనుల రాజ్యాధికారంతోనే సామాజిక న్యాయం లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ననుమాస స్వామి, ప్రొఫెసర్ వెంకటదాస్, డాక్టర్ ప్రవీణ్, తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు , బత్తుల సిద్ధేశ్వర్, రోజా నేత తదితరులు పాల్గొన్నారు.

సన్మానం


పూజారి సురేష్‌చారికి జ్ఞాపిక అందజేస్తున్న ఏసీపీ సయ్యద్ ఫయాజ్

గోల్కొండ: చిన్న వయస్సు నుంచే భక్తిభావంతో గోల్కొండ కోట మహంకాళి అమ్మవారి ఆలయ పూజారిగా ప్రజల గుర్తింపు పొందడం గొప్ప విషయమని గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ అన్నారు. మహంకాళి అమ్మవారి ఆలయ పూజారిగా ఉంటూనే పేద విద్యార్థులు, నిరుపేదలకు సహాయం చేస్తున్న బి.సురేష్‌చారికి ఉర్దూ హైస్కూల్ తరపున సన్మానం చేశారు. ఈ సందర్భంగా సురేష్‌చారి మాట్లాడుతూ...అమ్మవారి ఆశీర్వాదంతోనే పూజారి వృత్తిని విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సాయిబాబాచారి, శ్రీకాంత్‌చారి, హుస్సేన్, అకాడమీక్ హెడ్ యాస్మీన్‌బేగం తదితరులున్నారు.

శ్మశానవాటిక అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి

గోల్కొండ: సాలర్‌జంగ్ కాలనీ తిరుపల్లి గడ్డలోని హిందూ శ్మశానవాటిక అభివృద్ధికి ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ కృషి చేస్తున్నారని అభివృద్ధి కమిటీ ప్రతినిధులు ఎం.నర్సింహ, సోమారపు జనార్దన్ అన్నారు. శనివారం శ్మశానవాటిక వద్ద కొత్తగా వేసిన బోరు నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గతవారం ఎమ్మెల్యే చొరవతో శ్మశానవాటికలో నీటి ఎద్దడి తొలగించడానికి పవర్ బోరు వేయడం జరిగింది. ఈ పవర్ బోరు ద్వారా శ్మశానవాటికకు నీటి కొరత ఉండదని వారు అన్నారు. త్వరలోనే నీటి ట్యాంకర్‌తో పాటు ప్లాట్‌ఫామ్ కూడా నిర్మించడం జరుగుతుందన్నారు.


శ్మశానవాటికలోని పవర్ బోరును పరిశీలిస్తున్న ఆలయ ప్రతినిధులు

కాన్షీరామ్ అడుగుజాడల్లో నడవాలి


ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో దాత్రి సంక్షేమ సంఘం, దాత్రి కళాంజలిల సంయుక్త ఆధ్వర్యంలో మాజీ మాన్యశ్రీ కాన్షీరామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది టి.రాజు మాట్లాడుతూ..కాన్షీరామ్ ఆశయాల కోసం కృషి చేయాలన్నారు. ఆయన చూపిన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రముఖ నాట్య గురువు రవళి రమేష్ శిష్యబృందం చేసిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ జానపద కళాకారులు జి.మాస్టర్‌జీ, కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి దాయానంద్, బీఎల్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు మల్లా సూర్యప్రకాష్ రావు, చర్లపల్లి జైల్ సూపరింటెండెంట్ జి.రాంచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా మజ్లిస్


మజ్లిస్ నాయకులతో మాట్లాడుతున్న కౌసర్

గోల్కొండ: మజ్లిస్ పార్టీ ప్రజలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ అన్నారు. శనివారం ఆయనను పలువురు మజ్లిస్ నాయకులు కలిసి తమతమ ప్రాంతాల్లోని నీటి ఎద్దడి గురించి ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..తాగునీటి సరఫరాలో ఎటువంటి కోతలు లేవని స్పష్టం చేశారు. కార్వాన్ నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల వారికి సమ ప్రాధాన్యం ఇస్తూ నీటి సరఫరా చేస్తుందన్నారు. సాంకేతిక కారణాల వల్ల పలు ప్రాంతాల్లో నీటి సరఫరాలో అవాంతరాలు ఉండడం సహజమేనని అటువంటి సమయాల్లో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తామన్నారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి


జనరల్ మేనేజర్ జాన్ షరీఫ్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అబిడ్స్: గోషామహల్ నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఎం.ఆనంద్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. వేసవి కాలం ప్రారంభం కావడంతో అన్ని ప్రాంతాల్లో నీటి ఎద్దడి సమస్య తలెత్తుతుందన్నారు. ఈ మేరకు శనివారం వాటర్‌బోర్డు జనరల్ మేనేజర్ జాన్ షరీఫ్‌కు ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆనంద్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నీటి ఎద్దడి సమస్య నెలకొందని, బోర్‌వెల్స్ మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు కులశేఖర్, సాయి, సందీప్, బీఆర్ఎస్ నాయకులు అహ్మద్, బాబు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సిరి శక్తి పెయింటింగ్ ఎగ్జిబిషన్


ముగింపు వేడుకల్లో పాల్గొన్న కళాకారులు

విజయనగర్‌కాలనీ: మాసబ్‌ట్యాంక్ జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్సిటీ ప్రాంగణంలోని నెహ్రూ ఆర్ట్ గ్యాలరీలో వారం రోజుల నుంచి జరుగుతున్న పెయింటింగ్ ఎగ్జిబిషన్ శనివారంతో ముగిసింది. కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర సాహిత్య అకాడమి తెలుగు శాఖ కన్వీనర్ ప్రొఫెసర్ మృనాళిణి, ప్రముఖ స్టోరీ టెల్లర్ రజితారెడ్డి మాట్లాడుతూ..సిరి ఆర్ట్ గ్యాలరీ 30 ఏళ్ల నుంచి వేలాది మంది బాలికలకు, మహిళలకు, వృద్ధులకు పెయింటింగ్‌లో శిక్షణను ఇస్తుందన్నారు. 8 ఏళ్ల నుంచి 88 ఏళ్ల వయస్సు గల మహిళల 118 పెయింటింగ్స్ ఈ ప్రదర్శనలో ఉంచారన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన కళాకారులకు బహుమతులు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిరిస్వామి, శివకుమారి, వేణుగోపాల్, ప్రముఖ ఇంద్రజాలికుడు చొక్కాపు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో డంపింగ్


ప్రభుత్వ భూమిలో వేసిన వ్యర్థాలు

మణికొండ: ప్రభుత్వ భూమిలో యథేచ్ఛగా ఓ నిర్మాణ సంస్థ డంపింగ్ చేస్తున్నా అధికారులు పట్టించుకోవటం లేదని కోకాపేటవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నార్సింగి మున్సిపాలిటీ, కోకాపేట రెవెన్యూ సర్వే నెంబర్ 144లో రెండు ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. దాని పక్కనే ఓ నిర్మాణ సంస్థ తమ కార్యకలాపాలను కొనసాగిస్తుంది. బిల్డింగ్ వేస్ట్ మెటీరియల్‌ను ప్రభుత్వ భూమిలోకి పడేయటంతో పక్కనున్న నివాసాల్లో దుమ్ము చేరుతుంది. దాంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఇదే విషయాన్ని అటు నిర్మాణ సంస్థ, ఇటు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు ప్రభుత్వ భూమిలో డంపింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని, లేకుంటే జిల్లా కలెక్టర్, హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.